**టెండర్ నెం. II** దరఖాస్తు వెల రూ|| **500/-**

**ఓం సాయి** **శ్రీ సాయి** **జయజయసాయి**

# శ్రీ షిరిడి సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్

**(రిజిష్టర్ నెం. 646/92)**

**దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్ – 500 060**

**ఫోన్ నెం: 040–2406656, 24166566**

www.saisansthan.in

## ప్రొవిజన్స్ మరియు డ్రైఫ్రూట్స్ సరఫరా కొరకు టెండర్ దరఖాస్తు.

శ్రీ షిరిడి సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్, దిల్‌సుఖ్‌నగర్, వారికి అవసరమగు వివిధ రకముల కోరిన ప్రొవిజన్స్ మరియు డ్రైఫ్రూట్స్ సరఫరాచేయుటకు ఆసక్తి గల హోల్‌సెల్ మరియు రిటైల్ వర్తకదారుల నుండి సీల్డ్ టెండర్లు కోరడమైనది. ఆసక్తి గల ఏజన్సీలు సంస్థాన్ P.R.O కార్యాలయము రూ.500/- చెల్లించి దరఖాస్తు, మరియు నియమ నిబంధనల వివరములు పొందవచ్చు మరియు టెండరు ఫారములను ***సంస్థాన్ వెబ్ సైట్*** www.saisansthan.in నుండి కూడా పొందవచ్చును. అట్టి టెండరు ధరఖాస్తుకి రూ|| 500/-లు అదనంగా చెల్లించవలెను. పూర్తి చేసిన టెండరు దరఖాస్తులను సీల్ట్ కవరులో **తేది: 21.03.2020 సా||.04:00 *గంటల* లోపు *సంస్థాన్*** P.R.O కార్యాలయము నందు టెండర్ బాక్స్‌లో వేయవలెను. అదే రోజు **తేది. 21.03.2020 శనివారము నాడు** సా||.5:30ని||లకు టెండర్లు తెరవబడును. ఈ టెండర్లు, ఈ క్రింది నియమ నిబంధనలు లోబడి సమర్పించవలెను.

## నియమ నిబంధనలు

1. సంస్థాన్ ట్రస్ట్ వారు పంపిణీ చేసిన ఫారములలో, దరఖాస్తు పూర్తి చేసి, కోరిన ఇతర పత్రములు జతచేసి సీల్డు కవర్‌లో ఈ టెండర్ దాఖలు చేయవలెను.
2. ప్రొవిజన్స్ **తేది. 01.04.2020 నుండి తేది. 31.03.2021** వరకు ఒక సంవత్సర కాలం (12 నెలలు) సరఫరా చేయవలెను.
3. ప్రొవిజన్స్ మరియు డ్రైఫ్రూట్స్ సరఫరా ప్రతి పదిహేను (15) రోజులకు ఒకసారి సరఫరా చేయవలెను.
4. ప్రొవిజన్స్ మరియు డ్రైఫ్రూట్స్ సరఫరా పేర్కొంటున్న MRP ధర తెలంగాణ ప్రభుత్వ మార్కెటింగ్/పౌర సరఫరా శాఖ వారి నిర్ధేశించిన నియమములను అనుసరించి హైదరాబాదు

మార్కెట్ కమిటీ (మలక్‌పేట్/ఉస్మాన్‌గంజ్/బేగంబజార్) ప్రకారము నిర్ధారణ చేయబడుతుంది. ఈ ధరలను మార్కెట్ కమిటి లేదా దిన పత్రికల ద్వారా ధృవీకరించుకోబడుతుంది.

5. కోరిన నాణ్యత ప్రమాణము మరియు తూకము తగిన ప్రమాణములలో లేని యెడల, లేక ఏదెనైా ఇతర కారణముల వలన ప్రొవిజన్స్ మరియు డ్రైఫ్రూట్స్ సరఫరా తిరస్కరించినచో, సరఫరాదారులు తమ స్వంత ఖర్చుతో **24** గంటలలోపు తమ పంపిణీని వెనుకకు తీసుకొని వెళ్ళవలెను. లేనిచో అట్టి పంపిణీకి సంస్థాన్ ట్రస్ట్ ఎటువంటి బాధ్యత వహించదు.

6. సరఫరాదారులు, మార్కెట్ ధరలకు (MRP) తమ ధరను తక్కువ లేదా ఎక్కువ శాతముతో కోట్ చేయవలెను.

7. సరఫరాదారులు, కోట్ చేస్తున్న ధర, ప్రొవిజన్స్ మరియు డ్రైఫ్రూట్స్ సరఫరా సంచులు, సంస్థాన్ ట్రస్ట్, దిల్‌సుఖ్‌నగర్ వద్దకు సరఫరా, హమాలి, ట్యాక్స్‌లు, బ్యాంక్ ఛార్జిలు మరియు ఇతర ఏదెనైా ఖర్చులు మొత్తం కలుపుకొని ఉండాలి. ఒకసారి పేర్కొనబడిన శాతము కాల పరిమితి పూర్తి అయ్యేంతవరకూ ఎటువంటి పరిస్థితులలోను మార్చబడదు.

8. సంస్థాన్ ట్రస్ట్ వారు, పర్చేజ్ ఆర్డరు ఇచ్చిన **48** గంటలలోపు, సంస్థాన్ ట్రస్ట్ కార్యాలయ పనివేళలలో ప్రొవిజన్స్ మరియు డ్రైఫ్రూట్స్ సరఫరా చేయవలెను.

9. సరఫరా అయిన సమయములో ఖచ్చితంగా నాణ్యత మరియు కొలతలను సరి చూసుకొని, వస్తువులు అందినట్టుగా ట్రస్ట్ అధీకృత సిబ్బంది నుండి తగిన రశీదు (DC) పొందవలెను. అత్యవసర సమయములలో నాణ్యత **24** గంటలలోపు తెలిపే అధికారం సంస్థాన్ ట్రస్ట్ కలిగి ఉంటుంది.

10. సంస్థాన్ ట్రస్ట్ వారు వస్తువులు ముట్టినట్టుగా ఇచ్చిన రశీదు (DC) తో నిర్దేశించిన నిర్ణీత బిల్లును సంస్థాన్ ట్రస్ట్ వారికి ఇచ్చిన పది పనిదినములలో, వారికి చెల్లించవలసిన మొత్తము అకౌంట్ పేయి చెక్కు లేదా NEFT/RTGS లేదా నెట్ బ్యాంకింగ్ ద్వారా సంస్థ పేరుమీద పెకైము మొత్తము చెల్లించబడుతుంది.

11. సంస్థాన్ ట్రస్ట్ వారిచే చెల్లింపులకు ఇన్‌కమ్‌ట్యాక్స్ వారి నిబంధనల ప్రకారము అవసరమైన ఎడల T.D.S మినహాయించబడుతుంది.

12. సరఫరా దారులు తమకు నిర్దేశించిన సమయము (**48** గంటల నుండి – **7** రోజుల వరకు) లోపల నిర్దేశించిన ప్రమాణముతో సరఫరా చేయనిచో, సరఫరా మొత్తం దరలో **10%** ధరను అపరాధ రుసుంగా మినహాయించబడుతుంది.

13. నిర్దేశించిన తేదికి **7** రోజులలో నిర్దేశించిన ప్రమాణములతో ప్రొవిజన్స్ మరియు డ్రైఫ్రూట్స్ సరఫరా చేయలేకపోయినచో సరఫరా సంస్థవారి కాంట్రాక్టును ఎటువంటి నోటీసు లేకుండా రద్దుచేసే అధికారం, ట్రస్ట్ బోర్డుకు ఉంటుంది. అటువంటి సందర్భములో వారి EMDను

స్వాదీన పరుచుకొనుటకు మరియు కనిష్టంగా 3 సంవత్సరాలు సంస్థాన్ ట్రస్ట్‌కు ఎటువంటి సరఫరా చేయకుండా నిరోధించుటకు సంస్థాన్ ట్రస్ట్ అధికారము కలిగి ఉంటుంది.

14. **GST** మరియు ఇన్‌కమ్ ట్యాక్స్ చెల్లింపుదారులు మాత్రమే ఈ టెండర్ దాఖలు చేయుటకు అర్హులు. టెండర్ దరఖాస్తుతోపాటు, సంస్థ యొక్క GST రిజిస్ట్రేషన్ ఫార్మ్ మరియు ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్న్స్ మరియు **PAN నెంబర్** కాపీని జతపరచవలెను.

15. సంస్థాన్ ట్రస్ట్ వారు, సరఫరా సమయము, నాణ్యతలో మరియు ఏదైనా ఇతర చట్ట విరుద్ధమైన విషయములలో సరఫరాదారు పాల్గొన్నచో, కాల పరిమితితో సంబంధం లేకుండా సరఫరా సంస్థను తొలగించే సర్వ అధికారములు కలిగియున్నారు. అట్టి సందర్భములలో EMDసొమ్మును తిరిగి ఇవ్వబడదు మరియు సరఫరాదారుని యొక్క ఎటువంటి ఆక్షేపణలు అంగీకరించబడవు.

16. సరఫరా మరియు నాణ్యత విషయములలో ఎటువంటి రకమైన నిబంధననైనా విధించే హక్కు సంస్థాన్ ట్రస్ట్ కలిగి ఉంటుంది.

17. సంస్థాన్ ట్రస్ట్‌తో చేయబడు లావాదేవీలు లిఖిత పూర్వకంగా చేయవలెను. మౌఖిక ప్రతిపాదనలు చెల్లుబాటు కావు.

18. టెండర్లను ఎటువంటి కారణం చూపకుండా రద్దు చేయుటకు లేదా వాయిదా వేయుటకు సంస్థాన్ ట్రస్ట్ వారికి పూర్తి అధికారము కలదు.

19. టెండర్‌లో పాల్గొనదలచిన సంస్థలు నిర్ణీత నమూనాతో పాటు **E.M.D రూ|| 25,000/-** (రూపాయలు ఇరువది ఐదు వేలు మాత్రమే) డిమాండ్ డ్రాఫ్ట్ ఏదైనా జాతీయ బ్యాంక్ నుండి ***శ్రీ షిరిడి సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్, చారిటి దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్*** వారి పేరున పొంది జతపరచవలెను.

20. అంతర్జాలము (Internet) ద్వారా డౌన్‌లోడ్ చేసిన దరఖాస్తులకు **రూ|| 500/-** (రూపాయలు ఐదు వందలు మాత్రమే) ల D.D ని (తిరిగి చెల్లింపబడదు) ఏదైనా జాతీయ బ్యాంక్ నుండి ***శ్రీ షిరిడి సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్*** వారి పేరున పొంది దరఖాస్తు రుసుం కొరకు అదనంగా జతపరచవలసి ఉంటుంది.

21. నిర్దేశించిన సమయము తర్వాత వచ్చిన దరఖాస్తులు ఎటువంటి పరిస్థితులోను ఆమోదింపబడవు.

22. ఆమోదము పొందిన టెండర్ సంస్థ యొక్క EMD మొత్తం తప్ప మిగిలిన టెండర్‌దారు EMDని టెండర్ తెరచిన 15 రోజులలో తిరిగి A/c Payee చెక్కు ద్వారా లేదా NEFT/RTGS లేదా నెట్ బ్యాంకింగ్ ద్వారా టెండర్ దాఖలు చేసిన సంస్థ పేరు మీద తిరిగి చెల్లింపబడుతుంది.

ఆమోదము పొందిన టెండరుదారు యొక్క EMD ని సరఫరా కాలపరిమితి పూర్తి అయ్యేంతవరకు సంస్థాన్ యందు Security Deposit గా ఉంచబడుతుంది.

23. టెండర్ ఖాయపరచిన తర్వాత నిర్ణీత నమూనా పత్రములో కమిటీ విధించే నిబంధనలకు బద్దుడై ప్రొవిజన్స్ మరియు డ్రైఫ్రూట్స్ సరఫరా చేయగలమని సంస్థ హామీ పత్రము వ్రాసి ఇవ్వవలెను.

24. టెండర్ దారుని యొక్క సరఫరా, సంతృప్తికరంగా ఉన్నచో ఆమోదింపబడిన నియమ నిబంధనలకు అనుసరించి టెండర్ యొక్క కాలపరిమితి పొడిగింపునకు అవకాశము ట్రస్ట్‌బోర్డు కలిగి ఉంటుంది. అటువంటి సమయములో ఇరుపక్షాల ఆమోదమును వ్రాతపూర్వకముగా చేసుకొనవలెను.

25. శ్రీ షిరిడి సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ ధర్మకర్తలు, సిబ్బందితో ఎటువంటి లావాదేవీలు కలిగి వున్న వ్యక్తులు, లేదా రక్తసంబంధికులు ఈ టెండరు దాఖలు చేయుటకు అనర్హులు.

26. టెండరు ధరఖాస్తు పై ఎటువంటి కొట్టివేతలు లేదా దిద్దుబాట్లు ఉండరాదు. టెండరు దారులు కేవలం నలుపురంగు బాల్‌పెన్‌ను మాత్రమే ఉపయోగించవలెను.

27. గతంలో సంస్థాన్ టెండర్‌లో అనుమతి పొందిన రిటైల్ వర్తకదారులు/వివిధ సంస్థలు/ ఏజన్సీలు- సరుకుల సరఫరాలలో/సేవలలో నాణ్యత లోపం మరియు జ్యాపం చేసిన వారు మరియు సంస్థాన్‌ట్రస్ట్‌కు బకాయిలువున్నవారు ఈ టెండర్‌లో పాల్గొనుటకు అనర్హులు.

కార్యవర్గము

ఓం సాయి　　　　శ్రీ సాయి　　　　జయజయ సాయి

# శ్రీ షిరిడి సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్

**(రి.నెం.646/92)**

**దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్-500 060**

**ఫోన్ నెం: 040-24066566, 24166566**

www.saisansthan.in

## ప్రొవిజన్స్ మరియు డ్రైఫ్రూట్స్ సరఫరా కొరకు టెండర్ దరఖాస్తు.

| ఏజెన్సి యొక్క యజమాని/ పాస్ సైజు ఫోటో పాస్ పోర్టు సైజు |
|---|

1. సంస్థ పేరు :

2. చిరునామా :

3. GST రిజిస్ట్రేషన్ నెం :
   (కాపీ జతపరచవలెను)
4. ఇన్‌కమ్‌ట్యాక్స్ పాన్ నెం:
   (కాపీ జతపరచవలెను)
5. ధరావత్తు మొత్తం
   రూ.________________
   డి.డి. నెం.___________
   తేది: ________________
   బ్యాంక్ : _________________
   శాఖ : _________________
   చెల్లుబాటు అగు తేది:
6. టెండర్ దారుని యొక్క బ్యాంక్ అకౌంట్ నెంబర్ ____________________________
   అకౌంట్ దారుని పేరు _______________________________________________

**బ్యాంక్ పేరు ______________________________**

**బ్యాంక్ బ్రాంచ్ పేరు ________________________**

**IFSC Code. _____________________________**

**(గమనిక: బ్యాంక్ పాస్ బుక్ యొక్క మొదటి పేజి కాపీని జతపరచవలెను)**

**నేను/మేము పైన పేర్కొనబడిన వివరములు సరి అయినవి అని ధృవీకరిస్తూ, ప్రొవిజన్స్ మరియు డ్రైఫ్రూట్స్ సరఫరా విషయములో శ్రీ షిరిడి సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ వారి నియమ నిబందనలకు లోబడి ప్రొవిజన్స్ మరియు డ్రైఫ్రూట్స్ సరఫరా చేయడానికి వాగ్దానము చేయుచున్నాను.**

తేది: సంతకము

స్టాంపు వేయవలెను

పేరు:

హోదా:

చిరునామ:

ఫోన్ నెం:

## ప్రొవిజన్స్ మరియు డ్రైఫ్రూట్స్ సరఫరా చేయవలసిన సరుకుల వివరములు

*(హమాలి, సరఫరా, రవాణా, ట్యాక్స్‌లు, మరియు ఇతర ఏదైనా ఖర్చులు మొత్తం కలుపుకొని ఉండాలి).*

| క్రమ సంఖ్య | బ్రాండ్ | క్వాలిటి | పరిమాణము నెలకు సుమారు | హైదరాబాద్/మలక్‌పేట్/ఉస్మాన్‌గంజ్/బేగం బజార్) మార్కెట్ కమిటి వారి నిర్ధారిత ధర (MRP) పై ఎక్కువ (+)లేదా తక్కువ (–)శాతము | |
|---|---|---|---|---|---|
| | | | | Unit | Unit Rate . |
| 1. | కందిపప్పు | ఎ | 700 kgs | Per 1 kg | |
| 2. | మినపప్పు | ఎ | 200 kgs | Per 1 kg | |
| 3. | శనగ పప్పు | ఎ | 900 kgs | Per 1 kg | |
| 4. | పెసర పప్పు | ఎ | 100 kgs | Per 1 kg | |
| 5. | పుట్నాల పప్పు | ఎ | 20 kgs | Per 1 kg | |
| 6. | బొంబాయి రవ్వ | ఎ | 350 kgs | Per 1 kg | |
| 7. | ఇడ్లీ రవ్వ | ఎ–1 | 25 kgs | Per 1 kg | |
| 8. | గోధమ రవ్వ | premium | 200 kgs | Per 1 kg | |
| 9. | గోధమ పిండి | Ashirvad Brand | 50 kgs | Per 1 kg | |
| 10. | పసుపు | Agmark/agri gold | 40 kgs | Per 1 kg | |
| 11. | కారం | నెం.1 | 60 kgs | Per 1 kg | |
| 12. | చింతపండు | seedless | 420 kgs | Per 1 kg | |
| 13. | బెల్లం | fine | 160 kgs | Per 1 kg | |
| 14. | పల్లి | fine | 150 kgs | Per 1 kg | |
| 15. | కాబూలి శనగలు | నెం.1 | 100 kgs | Per 1 kg | |
| 16. | టీ పౌడర్ | | 20 kgs | Per 1 kg | |
| 17. | ఆవాలు | నెం.1 | 35 kgs | Per 1 kg | |
| 18. | యాలకులు (తెల్లవి) | నెం.1 | 4 kgs | Per 1 kg | |
| 19. | లవంగాలు | నెం.1 | 1 kg | Per 250 గ్రాం | |

| | | | | | |
|---|---|---|---|---|---|
| 20. | ఇంగువ | LG | 12 kgs | Per 1 kg | |
| 21. | ఎండు మర్చి | premium | 60 kgs | Per 1 kg | |
| 22. | ఉల్లిపాయలు | నెం.1 | 300 kgs | Per 1 kg | |
| 23. | వెల్లులిల పాయలు | నెం.1 | 16 kgs | Per 1 kg | |
| 24. | ఉప్పు | Ashirvad/Tata | 400 kgs | Per 1 kg | |
| 25. | బాంబినో | నెం.1 | 15 kgs | Per 1 kg | |
| 26. | కొబ్బరి పౌడర్ | నెం.1 | 25 kgs | Per 1 kg | |
| 27. | సాంబర్ పౌడర్ | Agmark/agri gold | 20 kgs | Per 1 kg | |
| 28. | రసం పౌడర్ | Agmark/agri gold | 20 kgs | Per 1 kg | |
| 29. | పచ్చ కర్పూరం | నెం.1 | 2 kgs | Per 250 గ్రాం | |
| 30. | కేసరి (కలర్స్) | నెం.1/999 | 1 kg | Per 1 Box | |
| 31. | పచ్చ యాలకులు | medium size fine qyality | 20 kgs | Per 250 గ్రాం | |
| 32. | మినుపగుళ్ళు | నెం.1 | 50 kgs | Per 1 kg | |
| 33. | తేనే | Dauber | 2 kgs | Per 500 గ్రాం | |
| 34. | జిల్లకర్ర | నెం.1 | 15 kgs | Per 1 kg | |
| 35. | గసాలు | నెం.1 | 5 kgs | Per 500 గ్రాం | |
| 36. | నువ్వులు | నెం.1 | 5 kgs | Per 500 గ్రాం | |
| 37. | అటుకులు | నెం.1 | 5 kgs | Per 1 kg | |
| 38. | దాల్చిన చెక్క | fine quality | 1 kg | Per 200 గ్రాం | |
| 39. | సాజీర | నెం.1 | 1 kg | Per 200 గ్రాం | |
| 40. | మిరియాలు | fine quality | 1 kg | Per 200 గ్రాం | |
| 41. | దనియాల పౌడర్ | నెం.1 | 20 kgs | Per 1 kg | |
| 42. | తినే సోడా | fine quality | 1 kg | Per 200 గ్రాం | |

| | | | | | |
|---|---|---|---|---|---|
| 43. | మెంతులు | fine quality | 1 kg | Per 250 గ్రాం | |
| 44. | గంధం | fine quality | 3 dozens | Per 1 No | |
| 45. | అష్టగంధం | నెం.1 | 4 No's | Per 1 No | |
| 46. | పసుపు కొమ్ములు | fine quality | 10 kgs | Per 1 kg | |
| 47. | కుంకుమ | fine quality | 10 kgs | Per 1 kg | |
| 48. | సాంబ్రాని | fine quality | 10 kgs | Per 1 kg | |
| 49. | వక్కలు | fine quality | 10 kgs | Per 500 గ్రాం | |
| 50. | కంకనాల దారం | fine quality | 24 pices | Per 1 Bundle | |
| 51. | ఖర్జూరం | fine quality | 15 kgs | Per 500 గ్రాం | |
| 52. | సర్ఫ్ (వీల్ ) | HUL | 150 Kgs | Per 1 kg | |
| 53. | సర్ఫ్ ఎక్సెల్ | Hindusthan –Unlever Ltd | 10 kgs | Per 1 kg | |
| 54. | సాబీనా | No.1 | 200 kgs | Per 1 kg | |
| 55. | స్కార్బర్ (స్టీల్ ) | Helping Hand | 72 No's | Per 1 Dozen | |
| 56. | స్కర్బ్ పాడ్ | Scotch brite | 72 No's | Per 1 Dozen | |

# సరఫరా చేయవలసిన డ్రైఫ్రూట్స్ వివరములు

| క్రమ సంఖ్య | బ్రాండ్ | క్వాలిటి | పరిమాణము నెలకు సుమారు | **హైదరాబాద్/మలక్‌పేట్/ఉస్మాన్‌గంజ్/బేగం బజార్) మార్కెట్ కమిటి వారి నిర్ధారిత ధర (MRP) పై ఎక్కువ (+)లేదా తక్కువ (–)శాతము** |
|---|---|---|---|---|
| 1 | కాజు (2 pieces) | నెం.1 | 80 kgs | |
| 2 | కిస్ మిస్ | నెం.1 | 80 kgs | |
| 3 | మిస్రి | నెం.1 | 50 kgs | |
| 4 | పిస్తా | నెం.1 | 5 kgs | |

| | | | | |
|---|---|---|---|---|
| **5** | బాదం | నెం.1 | 5 kgs | |
| **6** | చిరంజీ | నెం.1 | 5 kgs | |

తేది:

సంతకము

పేరు:

హోదా:

ఫోన్ నెం.

(స్టాంపు వేయవలెను)